జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 17 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6



## బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు అందుకున్న ఎండోమెంట్ ఈఓ కె.సులోచన




2లో... ▸



# గంజాయి... నిర్మూలన సాధ్యమేనా...?

2 లో..

- తనిఖీలు నిర్వహించిన ఆగని దందా
- గంజాయి రవాణాను అరికట్టడంలో పోలీసులు విఫలం
- మత్తుకు బానిసలు అవుతున్న యువత
- ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు

గంజాయి రవాణాను పూర్తిగా నియంత్రించడంలో పోలీసులు విఫలం అయ్యారానే తెలుస్తుంది. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సప్లై చేసే వాహనాలను పట్టుకునేందుకు పెద్ద మొత్తంలో నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించినా.. గంజాయి ముఠా ప్రత్యేక వాహనాలలో తరలిస్తున్నారు.పోలీసులు ఆశించిన స్థాయి లో సమాచారం రాబట్టలేక పోతున్నారు.

◆ లక్ష్మీదేవిపల్లి, ప్రజాజ్యోతి

## రైల్వే స్టేషన్ ను సందర్శించిన సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్

రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని

రాజీవ్ పార్క్ వద్ద వాకార్స్, ప్రజలకు కోసం దారి సౌకర్యం కల్పించాలి

సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస రెడ్డి




**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి**

సికింద్రాబాద్ డివిజన్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ గా నామినేటెడ్ అయిన వై. శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం రైల్వే స్టేషన్ ని సోమవారం సందర్శించి అధికారుల తోపలు అంశాల పై చర్చించరు. రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించి మాట్లాడారు.కొత్తగూడెం నుండి పుణ్యక్షేత్రమైన తిరుపతికి ప్రత్యేక స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.మణుగూరు నుండి డోర్నకల్ వరకు మంజూరైన డబుల్ రైల్వే ట్రాక్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నరు.కొత్తగూడెం నుండి బలార్షా వరకు వెళ్లే సింగరేణి ట్రైన్ లో కూర్చోవడానికి సీట్లు,టాయిలెట్స్ తదితర సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తక్షణం

మిగతా 2 లో... ▸

## సింగరేణి దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):**

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో డిసెంబర్-23 వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో 'అత్యంత ప్రతిష్టాత్మకముగా జరిగే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకలకు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐ ఆర్ ఎస్ హాజరైతారని జి ఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్ సి & కన్వీనర్ కే.శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన

మిగతా 2 లో... ▸

- -థియేటర్లలోని క్యాంటిన్ లలో తినుబండారాల తయారి తేదీ ఎక్కడ?
- -20 రోజుల కాలపరిమితి అని ముద్రణ!
- -ఆ తినుబండారాలు నాణ్యతయేనా?
- -కొన్ని సందర్భాల్లో దుర్వాసన వస్తున్న వైనం?
- -పట్టించుకొని క్యాంటీన్ నిర్వహకులు!
- -జిల్లా అధికారులు జర దృష్టి సారించరూ!





# ప్రేక్షకుల ప్రాణాలు అంటే... అంత అలుసా...?

2 లో..

థియేటర్ కు కుటుంబంతో కలిసి ఆహ్లాదం కోసం సినిమాకు వెళ్తే అనారోగ్య పాలయ్యే ప్రమాదం లేకపోలేదు. సాధారణంగా ఎక్కడైనా సినిమా థియేటర్ లలోని క్యాంటీన్ లలో సినిమా చూసేందుకు వచ్చే ప్రేక్షకుల కోసం తినుబండారాలను విక్రయిస్తూ ఉంటారు. ఆ తిరుబండారాలు ఎప్పుడు తయారయ్యాయో వాటిని ప్యాక్ చేసే దానిలో తప్పనిసరిగా పొందుపరిచి ఉండాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ థియేటర్లో నుండి క్యాంటీన్ నిర్వహకులు విక్రయాలు జరిపే తినుబండారాల ప్యాకింగ్ లో ఎలాంటి తయారుచేసిన తేదీ పొందుపరచకపోవడం విశేషం.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

## రైల్వే స్టేషన్ ను సందర్శించిన సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్

(మొదటి పేజీ తరువాయి... )

పుష్పుల్ ట్రైన్ మార్చి పాత ట్రైన్ ని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.కొత్తగూడెం నడి ఒడ్డులో ఉన్న రాజీవ్ పార్క్ మరియు ప్రగతి మైదాన్ కు వెళ్లే వాకర్స్ ప్రజల కోసం దారి సౌకర్యం కల్పించాలని రైల్వే అధికారులను కోరారు.భద్రాచలం రైల్వే లైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని కొత్తగూడెం కేంద్రంగా కొవ్వూరు రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏరియా ఆఫీసర్ మీనా మాట్లాడుతూ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ గా నమ్మినెట్ అయిన వై. శ్రీనివాస రెడ్డి ని రైల్వే అధికారులు యూనియన్ నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆఫీసర్ మీనా, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, స్టేషన్ సివిల్ ఇంజనీర్ జావేద్, మరియు సికింద్రాబాద్ డివిజన్ యూనియన్ ప్రెసిడెంట్ కాజా బాబా తో పాటు కాంగ్రెస్ నాయకులు బాల ప్రసాద్ రాజేష్, శ్యామ్, మాజీ స్టేషన్ మాస్టర్ చలం, నాయకులు రామారావు రవితేజ, సైదులు, శ్రీనివాస్, వెంకటేష్, సత్యనారాయణ ,శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ వేడుకలలో భాగంగా ఆ రోజు ఉదయం సింగరేణి ప్రధాన కార్యాలయము నుండి ప్రకాశం స్టేడియం వరకు జరిగే సింగరేణి రన్, అనంతరం ప్రకాశం స్టేడియం నందు సింగరేణి సేవా సమితి సభ్యులచే ఏర్పాటు చేసే స్టాల్స్ లో సేవా సభ్యులు తయారుచేసే వస్తువుల ప్రదర్శనలో సింగరేణి సేవా మహిళలు చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా సేవా మహిళల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయనున్నామని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరం లో సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహించే వృత్తి శిక్షణా కోర్సుల వివరాల గురించి , 01-01-2025 నుండి హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్ లో 45 రోజులపాటు నిర్వహించే ఎగ్జిబిషన్ నందు సింగరేణి సేవా సమితి ద్వారా ఏర్పాటు చేసే స్టాల్ గురించి చర్చించారు. హెడ్డాఫీస్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో డి.హరిణి సత్యనారాయణ, జి.సునీతా వేంకటేశ్వర రెడ్డి లు పాల్గొన్నారు.

## బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు అందుకున్న ఎండోమెంట్ ఈఓ కె.సులోచన

**కొత్తగూడెం /డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):**

బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు 2024 సంవత్సరమునకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో గల పాండురంగ భజన మందిర్ నందు గ్రేడ్-1 కార్య నిర్వహణాధికారి గా విధులు నిర్వహిస్తున్న కె. సులోచన ఎంపికై డిసెంబర్ 15వ తేదీన న్యూఢిల్లీలో ఆంధ్ర అడిటోరియం లో జరిగిన... బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఎ) 17వ నేషనల్ కాన్ఫరెన్స్ లో BSA నేషనల్ చైర్మన్, బిడిఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ & జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. యు. సుబ్రహ్మనియన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ గారు మాట్లాడుతూ...ఎస్.సి., ఎస్.టి, బి.సి & మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు, ఈ అవార్డును అందచేస్తున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా ఢిల్లీ క్యాబినెట్ మినిస్టర్ ముకేశ్ కుమార్ ఆహ్లావత్తు ముఖ్య అతిధులుగా ఢిల్లీ కరోల్ బాగ్ ఎమ్మెల్యే విశేష్ రవి, మాన్యశ్రీ కాన్షిరాం సోదరి, కాన్షిరాం ఫౌండేషన్ చైర్ పర్సన్ బిబి స్వర్ణ కౌర్ పాల్గొన్నారని, ఆలిండియాలోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరైనారని తెలిపారు. ఈ అవార్డు అందజేసిన వారిలో... బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మనవిర్సింగ్ పర్చా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం గౌతమ్, రాష్ట్ర కో -ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటికంటి ఐలయ్య, వివిధ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారని తెలిపారు. ఈఓ సులోచన మాట్లాడుతూ... అవార్డు అందుకున్నందుకు చాలా ప్రోత్సాహకంగా ఉందని ఆనందంగా చెపుతూ....బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణకి ధన్యవాదములు తెలిపారు.

# గంజాయి నిర్మూలన సాధ్యమేనా..?

**లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):**

గడిచిన 10 నెలల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకొని,వారి వద్ద నుంచి 7,787712 కేజీలు గంజాయిని పట్టుకున్నారు.విలువ సుమారు 19,46,92,800 ఉంటుంది. పట్టుబడిన గంజాయి పై సుమారు 88 కేసులు నమోదయ్యాయి.ఇతర రాష్ట్రాలతో పాటు,భద్రాద్రి జిల్లా కు భారీగా మత్తు పదార్థాలు రవాణా అవుతున్నాయన్న సమాచారం పోలీస్ యంత్రాంగం వద్ద ఉన్నప్పటికీ,పక్కా సమాచారం కోసం తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది జనవరి 10వ తేదీన కారులో తరలిస్తున్న రూ.25 లక్షల విలువ చేసే గంజాయిని కొత్తగూడెం పోలీసులు పట్టుకున్నారు. గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు వన్ టౌన్ సిఐ కరుణాకర్ ఆదేశాలతో బస్టాండ్ సెంటర్ లో ఎస్ఐ విజయ వాహనాల తనిఖీలు చేపట్టారు. కర్ణాటకకు చెందిన పవనౌ చౌహాన్,నెహ్రూరాథోడ్, నారాయణ్ ఖేడ్కు చెందిన మెగావత్ శ్రీకాంత్ కారులో వెళ్తుండగా ఆపి తనిఖీ చేశారు. అందులో క్వింటా గంజాయి ప్యాకెట్ల రూపంలో లభించింది. దీంతో కారు, గంజాయి, నిందితులను పోలీస్ స్టేషన్కుతరలించారు. గంజాయి విలువ రూ.25 లక్షలు ఉంటుందని, ముగ్గురిపై కేసు నమోదు చేశామని సీఐ కరుణాకర్ తెలిపారు.ఏదేమైనప్పటికి డ్రగ్స్ వ్యాపారులు, పోలీసుల కళ్లు గప్పి చేరాల్సిన చోటికి మత్తు పదార్థాలను చేరవేసి వెళ్లిపోతుండడం పోలీసులకు సవాల్ గా మారింది. కొత్తగూడెంతో పాటు



జూలూరుపాడు, మంగయ్య బంజర్, చంద్రుగొండ, రామవరం, గరీబ్ పేట, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి, రేగళ్ల, బూడిదిగడ్డ, పాత కొత్తగూడెం, తోపాటు పలు గ్రామాల్లో కొంతమంది గుట్టుచప్పుడు కాకుండా గంజాయ్ విక్రయాలు సాగిస్తున్నారు. యువత దళారులతో సంబంధాలు ఏర్పర్చుకుని గుట్టుచప్పుడు కాకుండా గంజాయ్ ని సరఫరా చేస్తున్నారు. ప్యాకెట్ రూ.200నుంచి రూ.వెయ్యి వరకు విక్రయిస్తున్నారు.గంజాయ్ కి అలవాటుపడిన యువకులు, విద్యార్థుల ప్రవర్తనలో మార్పురావడాన్ని గమనించిన తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లల వద్ద గంజాయ్ ప్యాకెట్లను గుర్తించి మందలించినా మార్పురాకపోవడం,మానసిక పరిస్థితి పూర్తిగా దెబ్బతినడంతో మత్తుకోసం ఏం చేసుకుంటారో అని నిరంతరం కంటి మీద కునుకు లేకుండా వారి పిల్లలను పర్యవేక్షిస్తున్నారు.పట్టణానికి చెందిన యువకులు స్థానిక రామవరం, చమన్, గరీబ్ పేట్ బూడిడిగడ్డ, చుంచుపల్లిబైపాస్, గాజులరాంబస్తి, కూలీలైన్, పోస్టఫీస్, బాబూ క్యాంప్ ఏరియా, ఖాళీ ప్రదేశాల్లో గంజాయ్ సేవిస్తున్నట్లు సమాచారం. అలాగే కొత్తగూడెం,పాల్వంచ లో పలు పాన్ షాప్లో ఓసీబీ పేపర్లు రూ.15-20 చొప్పున గంజాయికి అలవాటుపడిన యువతకి మాత్రమే విక్రయిస్తున్నట్లు వినికిడి. పోలీస్ అధికారులు నిఘాపెట్టి గంజాయి విక్రయాలు సాగనీయకుండా చర్యలు తీసుకోవాలని యువత తల్లిదండ్రులు కోరుతున్నారు.

### మేము సైతం అంటూ ముందుకు

గంజాయి నిర్మూలన చేసేందుకు ప్రభుత్వం పోలీసు యంత్రాంగం కలిసి ఎన్నో కార్యక్రమాలు నిఘా ఏర్పాటు చేసిన శాశ్వత పరిష్కారం మాత్రం లభించడం లేదు. యువతకు తెలిపేందుకు సామాజిక మధ్యమాల ద్వారా పలు ఛాయాగ్ర లఘు చిత్రాలలో రూపొందించినా ఈ వ్యసనం వల్ల జరిగే అనర్థాలపై పూర్తి అవగాహన యువతకు కలగడం లేదు.కొందరు నవ యువకులు జీవితాలు భూగ్గిపాలు చేసుకుంటుంటే మరికొందరు మాత్రం తెలిసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని ముందుకు వస్తున్నారు. విద్యాలయాలు కళాశాలలు ఇందుకు సంబంధించిన భావి పౌరులకు తెలుపుతూ సమాజ సామాజిక పురోగతిలో ముందుకు వస్తున్నారు.

### గంజాయి నివారణ మనందరి బాధ్యత

**యూత్ కాంగ్రెస్ మహమ్మద్ ఆదిల్**



గంజాయి పై పోలీసులు వారి పరిధిలో అవగాహన కలిగిస్తున్నప్పటికీ తల్లిదండ్రులు తమ వంతుగా గంజాయి వల్ల జరిగే నష్టాలను వివరించి గంజాయి కి వ్యసనం కాకుండా చర్యలు చేపట్టాలి. పోలీసులు విద్యాసంస్థల తో పాటు విద్యార్థుల కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గంజాయి వినియోగం పై మరింతగా విద్యార్థులకు గంజాయి అవగాహన కల్పించేందుకు సాధ్యమవుతుంది. త్వరలో నా ఆధ్వర్యంలో యువతకు గంజాయి నిర్మూలన పై అవగాహన సదస్సులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాను. ఈ కార్యక్రమానికి ఉన్నత అధికారులు కూడా సహకరించాలని కోరుతున్నాను.

# ప్రేక్షకుల ప్రాణాలు అంటే అంత అలుసా!

**ఇల్లందు, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:**

థియేటర్ కు కుటుంబంతో కలిసి ఆహ్లాదం కోసం సినిమాకు వెళ్తే అనారోగ్య పాలయ్యే ప్రమాదం లేకపోలేదు. సాధారణంగా ఎక్కడైనా సినిమా థియేటర్ లలోని క్యాంటీన్ లలో సినిమా చూసేందుకు వచ్చే ప్రేక్షకుల కోసం తినుబండారాలను విక్రయిస్తూ ఉంటారు. ఆ తిరుబండారాలు ఎప్పుడు తయారయ్యాయో వాటిని ప్యాక్ చేసేదానిలో తప్పనిసరిగా పొందుపరిచి ఉండాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ థియేటర్లో నుండి క్యాంటీన్ నిర్వహకులు విక్రయాలు జరిపే తినుబండారాల ప్యాకింగ్ లో ఎలాంటి తయారుచేసిన తేదీ పొందుపరచకపోవడం విశేషం. దీంతో ప్రేక్షకుల ప్రాణాలు అంటే అంత అలుసా అని సినిమాలు వీక్షించేందుకు వచ్చిన ప్రేక్షకులు ప్రశ్నిస్తున్నారు. పైగా ఆ తినుబండారాల తయారీ తేదీ పొందుపరచకపోవడంతో పాటు 20 రోజుల కాలపరిమితి అని ముద్రించడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అసలు ఆ తినుబండారాలు ఎప్పుడు తయారు చేశారో తెలియకుండా 20 రోజుల కాలపరిమితి అని ముద్రించడం ఏమిటని క్యాంటీన్ నిర్వహకులను ప్రేక్షకులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇలా క్యాంటీన్ నిర్వహకులు ఇష్టానుసారంగా అసలు ఆ తినుబండారాలు నాణ్యతయేనా అనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా కొన్ని సందర్భాలలో ఆ తినుబండారాలు చాలా రోజుల పాటు నిల్వ ఉంచడంతో దుర్వాసన వచ్చిన సంఘటనలు అనేకం. తినుబండా రాల నుంచి దుర్వాసన వస్తుందని సదరు క్యాంటీన్ నిర్వహకుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రేక్షకులు పేర్కొంటున్నారు.సినిమా థియేటర్ కు వచ్చే ప్రేక్షకులకు పూర్తి నాణ్యతతో కూడిన తినుబండారాలను విక్రయించకుండా అందులో తయారైన తేదీని పొందుపరచకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రేక్షకులకు ఏమి జరిగితే మాకేంటి మా క్యాంటీన్లో ఉన్న తినుబండారాలు మాత్రం అమ్మితే చాలు అన్న విధంగా క్యాంటీన్ నిర్వహకులు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు చొరవ చూపి సినిమా థియేటర్లలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తినుబండావురాల విక్రయాలపై దిష్టిసారించి, ప్రేక్షకుల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రేక్షకులు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ ను వివరణ కోరగా జిల్లావ్యాప్తంగా అన్ని సినిమా థియేటర్లలోని క్యాంటీన్లలో ఇదే తంతు కొనసాగుతుందని తమ దృష్టికి వచ్చిందన్నారు.త్వరలోనే జిల్లావ్యాప్తంగా ఉన్న సినిమా థియేటర్లలో తనిఖీలు నిర్వహించి తినుబండారాలు కాలం చెల్లిన, తయారు తేదీ పొందుపరచని క్యాంటీన్ నిర్వహకులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్.**

**ములకలపల్లి, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:**

ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ కల్పించి మిగిలి ఉన్న రైతు రుణాలను తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పోడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావూజ, ఊకంటి రవికుమార్, గుగ్గల ఆదినారాయణ, నిమ్మల మధు, మంచాల సారయ్య ,కుంజా రామ్మూర్తి, గుగులోతు రవీందర్, సోయం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో,మోటార్ వర్కర్స్ యూనియన్ 2వ మహాసభ పోస్టర్స్ ఆవిష్కరణ

**స్వయం ఉపాధి అయిన మోటార్ రంగాన్ని కాపాడుకుందాం**

**ముఖ్యమంత్రి గారి హామీని అమలు చేయాలి**

**ఆటో మోటార్ కార్మికులను ఐక్యం చేద్దాం**

**పాయంవెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**టేకులపల్లి,డిసెంబర్ 16,ప్రజాజ్యోతి:**

తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, రిజిస్ట్రేషన్ నంబర్, బి 2540, టియుసిఐ అను బంధం రాష్ట్ర 2 వ,మహాసభను జయ ప్రదం చేయాలని మహాసభకు ముద్రించిన ప్రచార వాల్పోస్టర్లనుటేకులపల్లి సెంటర్లోసోమవారంఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో పాల్గొన్న సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, పాల్గొని మాట్లాడుతూ సోమవారం టేకులపల్లి లో జరగాల్సిన ఆటో మోటార్ నిర్మాణ జనరల్ బాడీని వాయిదా వేయడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో లక్షలాదిమంది ఆటో మోటార్ కార్మికులు ప్రభుత్వంమీద ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తున్నారు. వీరికి ఎటువంటి ప్రభుత్వ సహాయం అందడం లేదు. పైగా పన్నుల రూపాన ప్రభుత్వానికి వందలకోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం మాత్రం రొడ్డుప్రమాదాలకుడ్రైవర్లేకారణమని జరిమానాల రూపంలో వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. జై జవాన్ జై కిసాన్ జై డ్రైవర్ అన్న ప్రకటించాల్సింది పోయి, కేంద్ర ప్రభుత్వం 2019 మోటర్,రవాణా సవరణ చట్టం తెచ్చింది. ఈ సవరణ చట్టంలో 200 సెక్షన్లో ఏర్పాటు చేశారు. భారీ జరిమానాలు విధించే విధంగా రూపొందించారు. జరిమానులతో పాటుజైలు శిక్షలుకూడావిధిస్తున్నారు డ్రైవర్లను ఖూనీకోరులుగా మార్చి జైల్లో నిర్బంధించే విధంగా చట్టం రూపొందించారు. రాష్ట్రంలో పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు ఒరిగిపెట్టింది ఏమీ లేదు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలుచేయడానికి కాలయాపన చేస్తున్నది. ఎన్నికల మేనిఫెస్టోలో మోటర్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఇస్తామని హామీని ఇచ్చారు. కానీ నేటికీ సంవత్సరకాలం అవుతున్న అమలుకు నోచుకోవడంలేదు. ఈ తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రెండో మహాసభను ఈనెల 22న హైదరాబాదులో జరుపుకుంటున్నది. ఈ మహాసభలో కాంగ్రెస్ ఇచ్చిన, ఆటో డ్రైవర్లకు, లారీ తదితర డ్రైవర్లకు ఇచ్చిన హామీలపై పోరాడేందుకు పోరాట కర్తవ్యాలను రూపొందించుకొనుటకు, ఆటో లారీ డీసీఎం ట్రాలీ టాక్సీ మ్యాజిక్ తదితర రంగాల డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్, జి మదార్. జె రవీందర్. బి లింగ. బి రఘు. ఎస్ శ్రీను. ఏ శంకర్. టి శ్యామ్. రవితేజ. పి కృష్ణ. డి రాజేష్. సిహెచ్ సునీల్. పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం, క్రీడా స్ఫూర్తితో సాగాలి



**పాల్వంచ,డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి ):**

కొత్తగూడెంలో సి.ఎం. కప్ జిల్లా స్థాయి క్రీడల ప్రారంభోత్సవంలో కలెక్టర్ జితేష్.వి.పాటిల్,ఎస్పీ రోహిత్ రాజ్ లతో పాటు పాల్గొన్న కొత్వాల,క్రీడల్లో గెలుపు ఓటములు సహజం,క్రీడా స్ఫూర్తితో సాగాలని,తిరిగి విజయం కోసం ప్రయత్నించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, సి.ఎం. కప్ – 2024 జిల్లా స్థాయి క్రీడలు నేటి నుండి 20 తేది వరకు కొనసాగనున్నాయి, కొత్తగూడెం ప్రగతి మైదాన లో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్,ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్నకొత్వాల మాట్లాడుతూ మానవ జీవితంలో క్రీడలు ఎంతో అవసరమనీ,శరీర దృఢత్వానికి మానసికోల్లాసానికి ఎంతగానో ఉపకరిస్తాయని కొత్వాల అన్నారు,క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్న కలెక్టర్,ఎస్పి – కొత్వాల క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసి,వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిద్దేలా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్, ఎస్. పి.రోహిత్ రాజ్ ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని,వారు అభినందనీయులని కొత్వాల కొనియాడారు,ఈకార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం.పరంధామరెడ్డి,ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.యుగంధర్ రెడ్డి,కె. మహీధర్,వై. వెంకటేశ్వర్లు,రాజేంద్రప్రసాద్,జిల్లా కు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు.**



**జూలూరుపాడు, డిసెంబర్ 16(ప్రజా జ్యోతి )**

జూలూరుపాడు మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గుండిపిన్ని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధిక సంఖ్యలో డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని, డయాలసిస్ సేవలు కోసం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే బెడ్లు ఖాళీగా లేవని , ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్లిన అదే పరిస్థితి నెలకొందని, దీంతో డయాలసిస్ సేవలు అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సరైన సమయంలో డయాల్సి సేవలు అందక చిన్నారులు మహిళలు సైతం మృత్యువాత పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని అనంతరం గ్రామంలో ఈ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారని, ఈ వ్యాధితో గ్రామంలో మరణాలు సైతం రోజురోజుకీ ఎక్కువ అవుతున్నాయని, సరైన సమయంలో ప్రభుత్వ వైద్యం అందకపోవడంతో ఈ మరణాలను సంభవిస్తున్నాయని ఆయన ఆరోపించారు. గిరిజనులు అధికంగా ఉన్న మండలం కావడంతో ప్రైవేట్ వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో,ప్రభుత్వ అందించే వైద్యం కోసం ఎదురుచూస్తూ మృత్యువాత పడుతున్నార న్నారు. తక్షణమే స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## దశదిన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా...

**దమ్మపేట,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి );**



మండల పరిధిలోని తొట్టిపంపు పంచాయితీ తాటి మల్లమ్మ గుంపు గ్రామస్థుడైన తాటి కన్నారావు అనారోగ్యానికి గురై ఇటీవల కన్నుమూసారు.సోమవారం కన్నారావు దశ దిన కార్యక్రమానికి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరై,కన్నారావు చిత్రపటానికిపూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి తీవ్ర సానుభూతిని ప్రకటించిన మెచ్చా ,వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో తొట్టిపంపు మాజీ సర్పంచ్ దారా నరసింహారావు, వడ్లగూడెం మాజీ సర్పంచ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ పర్యటన



**ఇల్లందు, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె కాలనీలో గల సింగరేణి హైస్కూల్ లో సోమవారం ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ సందర్శించారు. స్కూల్ లోని తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయాలు పవిత్ర దేవాలయాలని సింగరేణి సి అండ్ యండి బలరాం నాయక్ చూపెట్టిన మార్గదర్శకంలో కుటుంబ స్ఫూర్తితో సింగరేణి విద్యాసంస్థలు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా తీర్చిదిద్దాలని, దానికి సంబంధించిన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ కళాశాలలో ఎంపీటీసీఎల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపిటిసి అనేది దేశంలో అతి పెద్ద విద్యా విధానాన్ని విద్యార్థులకు అభ్యసించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి డా. దివెల్లిడి నరసింహ స్వామి సమన్వయ కర్తగా నియమించడం జరిగిందన్నారు. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఏసిసి అగ్రికేట్ కోసం కొన్ని విషయాలపై సిబ్బందితో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. సెక్యూరిటీగా చార్జి తీసుకున్నప్పటినుంచి ప్రతి ఒక్క విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీలు చేసి ప్రధానోపాధ్యాయులు, బోధన బోధనేతర సిబ్బందికి సూచనలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విష్ణు ప్రియ, నరసమ్మ, రవీందర్, బొద్దుల శ్రీనివాసరావు, ఏ. శ్రీనివాసరావు, పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏపూరి బ్రహ్మంను పరామర్శించిన సిపిఐ నేతలు



**ఇల్లందు టౌన్, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:**

సిపిఐ అనుబంధ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం ఆరోగ్యం వల్ల విజయవాడలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా సోమవారం సిపిఐ 21 ఫీట్ శాఖ నేతలు వెళ్లి పరామర్శించారు. ఏపూరి బ్రహ్మం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, ఇల్లందు మండల సిపిఐ సహాయ కార్యదర్శి వడ్ల శ్రీనివాస్, 23వ వార్డు కౌన్సిలర్ మచ్చ రవీందర్, నాయకులు మంచాల వెంకటేశ్వర్లు, బొప్పిశెట్టి సత్యనారాయణ, గుడిపల్లి భాస్కర్, బంటు యాదగి, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జియంకు ఘన సన్మానం

**ఇల్లందు, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన వీసం కృష్ణయ్యను సోమవారం పిఎస్ఆర్ యువసేన ఉమ్మడి జిల్లా నాయకుడు ఆవునూరి గణేష్ ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు భవిష్యత్ కోసం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, పిఎస్ఆర్ సభ్యులు అశోక్, రామకృష్ణచారి పాల్గొన్నారు.

## శబరిమలై బయలుదేరిన అయ్యప్పలు



*గుండాల, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి*

41 రోజులకు పైబడి దీక్ష నిర్వహించిన అయ్యప్పలు ఇరుముడి కట్టుకొని శబరిమలై కి పయనమయ్యారు సోమవారం గుండాల మండల కేంద్రంలోని రామాలయంలో రంగ రంగ వైభవంగా పూజలు నిర్వహించారు మొదటగా పూజారులైన వెంకన్న సనతులచే గణపతి హోమం నిర్వహించారు. నటరాజ్ గురుస్వామి చే అయ్యప్పలు అయ్యప్పకు అభిషేక నిర్వహించారు అయ్యప్పల ఆధ్వర్యంలో మానాల ప్రభాకర్ తిరు కొల్లూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అయ్యప్పకు ఘనంగా అభిషేకం నిర్వహించి అనంతరం నటరాజ్ గురుస్వామి చే రుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇరుముడి కట్టుకొని శరణు ఘోష చెప్పుకుంటూ నగరంలో సంకీర్తనలు చేశారు మండల కేంద్రంలో సంకీర్తన చేసుకుంటూ శబరిమలై కి పయనమయ్యారు ఈ కార్యక్రమంలో యాసారపు రవి వ్యాసారపు సురేష్ గుండెబోయిన నాగరాజు గుండెబోయిన యాకయ్య గుండెబోయిన లక్ష్మణ్ మానాల ఉపేందర్ పిల్లి కృష్ణ సుధాకర్ శ్రీనవాస్తు పండితుడు సురేష్ తీగల ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల జోనల్ గేమ్స్ లో పాల్వంచ విద్యార్థులు ప్రతిభ



*పాల్వంచ, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి ):*

పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు శనివారం ఖమ్మం పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియం నందు జరిగిన శ్రీ చైతన్య విద్యాసంస్థల జోనల్ గేమ్స్ లో పాల్గొని ఖోఖో బాలికల జూనియర్ విభాగం నందు ద్వితీయ బహుమతి, క్యారమ్ బాలుర జూనియర్ విభాగం డబుల్స్ నందు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు సోమవారం విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఎజిఎం జయప్రకాశ్ ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య, డీన్ మధు, సి ఇంచార్జి నాగబాబు, పిఈటి కోటేశ్వరరావు, పూర్ణిమ, ఉపద్యాయినీ, ఉపాద్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఎజిఎం జయ ప్రకాష్, హైస్కూల్ కో – ఆర్డినేటర్ వెంకట్ విజయం సాధించిన విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పదివేల రూపాయల వేతనం అమలుపై అసెంబ్లీలో ప్రకటన చేయాలి

**– మధ్యాహ్న భోజన కార్మికుల 48 గంటల ధర్నాలో సిఐటియు డిమాండ్**




*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి ):*

తాము అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు పదివేల రూపాయల వేతనం అమలు చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో పదివేల రూపాయలు వేతనం అమలుపై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 48 గంటల కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను ప్రారంభించి కె.బ్రహ్మాచారి మాట్లాడారు. కార్మికులకు ఏం ప్రయోజనాలు కల్పించారని విజయోత్సవాలు జరుపుకుంటున్నారో ముఖ్యమంత్రి, మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరల విపరీతంగా పెరుగుతుంటే మధ్యాహ్న భోజన పథకం మెనూ ఛార్జీలు ఎందుకు పెంచటం లేదని నిలదీశారు. పదివేల రూపాయల వేతనాన్ని తక్షణం అమలు చేయాలని, ప్రతి కార్మికురాలికి పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం రెండు జతల కాటన్ చీరలు యూనిఫాం గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యం పొగ దగ్గర వంట చేస్తూ గుండె జబ్బులు, కంటిచూపు లోపించటం, శాసకోసవ్యాధులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద పిల్లల ఆకలి తీర్చి, విద్యా రంగం అభివృద్ధి కోసం విశేషమైన కృషి చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర వివక్షత ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. అప్పులు చేసి అన్నం వండి పెడుతున్నప్పటికీ ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని విమర్శించారు. మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల బిల్లులు చెల్లించే దగ్గర ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,ఓసీ అంటూ కులం పేరుతో విడగొట్టి బిల్లులు చెల్లిస్తున్నారని ఇది సామాజిక అసమానతలను రెచ్చగొట్టే విధంగా ఉందని ఈ పద్ధతిని విడనాడాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కోత పెడుతుందని విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా నాణ్యమైన పోషకాహారం అందించేందుకు వీలుగా నిధులు కేటాయింపును పెంచాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది. కోడిగుడ్లు, వంట గ్యాస్, ప్రభుత్వమే సప్లై చేయాలని ప్రతి పాఠశాలకు సౌకర్యవంతమైన వంట షెడ్డు నిర్మించడంతోపాటు వంట పాత్రను సరఫరా చేయాలని ధర్నా సందర్భంగా సిఐటియు డిమాండ్ చేసింది. రెండు రోజుల ధర్నాలో పాల్గొనేందుకు ప్రతి మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు దోసెడు, బియ్యం పిడికెడు కందిపప్పు, మంచి నూనె ఇతర నిత్యవసర సరుకులు తీసుకొచ్చి వంట వార్పు నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల ధర్నాకు 500 మందికి పైగా కార్మికులు హాజరయ్యారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి పద్మ, సుల్తానా, సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ పిట్టల అర్జున్, దొడ్డ రవికుమార్, కె. సత్య సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, సత్రపల్లి సాంబశివ రావు, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు యూనియన్ నాయకురాలు రామలక్ష్మి, వెంకట నరసమ్మ, సమ్మక్క, నిరోష, తిరుపతమ్మ, శివమ్మ, రమ, నాగమణి అనసూయ, శైలజ, కళావతి లక్ష్మి, నన్ని, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి ):*

ఖమ్మం పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచి వివిధ బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమ్య సోమవారం విలేకరులతో మాట్లాడుతూ..జోనల్ స్థాయి క్రీడా పోటీలలో తమ పాఠశాల విద్యార్థినులు కోకో విభాగంలో ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా క్యారమ్స్ పోటీలలో బాలుర జూనియర్ విభాగం డబుల్స్ నందు ద్వితీయ బహుమతిని సాధించినట్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏటీఎం జయప్రకాష్ ను బహుమతులు అందజేసినట్లు తెలిపారు. జోనల్ సైకిల్ బహుమతులు సాధించిన విద్యార్థులను పాల్వంచ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ వెంకట్ , పాఠశాల డీన్ మధు, ఇంచార్జ్ నాగబాబు, పిఈటి కోటేశ్వరరావు, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## యాబై రెండు లక్షల మొక్కల పెంపకమే లక్ష్యం

**డి ఆర్ డి ఓ పిడి విద్యా చందన.**



*జూలూరుపాడు డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి )*

జిల్లా వ్యాప్తంగా డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో 481 నర్సరీలో 52 లక్షల మొక్కల పెంపకమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు డిఆర్డిఓ పిడి విద్యాచందన తెలిపారు. సోమవారం ఆమె జూలూరుపాడు మండల పరిధిలోని పలు నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 21 రకాల మొక్కలను నర్సరీలో పెంచేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే బ్యాగుల్లో మట్టి నింపే కార్యక్రమం పూర్తయిందని, విత్తనాలు నాటుతున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె నరసాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇళ్ల సర్వే ను ఎప్పటికప్పుడు సమగ్రంగా నిర్వహించి మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. గుండెపుడి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆమె మధ్యాహ్న భోజనం వర్కర్లతో మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి, ఏపీఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీను మరణం సిపిఎం పార్టీ ఉద్యమానికి తీరనిలోటు

**సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య**




*జూలూరుపాడు డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి )*

జూలూరుపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు లాకావత్ శ్రీను ఇటీవల మృతి చెందారు. సోమవారం వారి స్వగ్రాంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ అధ్యక్షతన లాకావత్ శ్రీను సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య హాజరై శ్రీను చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లాకావత్ శ్రీను మరణం సిపిఎం పార్టీకి తీరని లోటుని అన్నారు. శ్రీను ఉద్యమ సమయంలో అనేక పోరాటాలు ముందుండేవాడని, ప్రధానంగా గిరిజన సమస్యలపై అనునిత్యం పోరాటం చేసేవాడని, వారి హక్కుల కోసం నిరంతరం శ్రమించారని అన్నారు. రైతుల పక్షాన రైతుల సమస్యలు పై అనేక పోరాటాలకి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. అలాంటి నాయకుడిని కోల్పోవడం సిపిఎం పార్టీకి, ఉద్యమాలకు తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, మండల కమిటీ సభ్యులు గడిదేసి కనక రత్నం, గార్లపాటి వెంకటి, వల్లమల్ల చందర్ రావు, బానోతు మధు, పేరుమల వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, తాటి పద్మ, బోడ అభిమిత్ర, బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు..

# నూతన మెనూ, డైట్ చార్జీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### –గిరిజన దర్బార్‌లో ఏపీవో డేవిడ్‌రాజ్



**భద్రాచలం, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలకు నూతనంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ, డైట్ ఛార్జీల ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు కాస్మోటిక్స్ తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హెచ్‌ఎం, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లకు ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ సూచించారు. సోమవారం ఐటీడీఏలో గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజన గ్రామాల నుంచి గిరిజనులు తీసుకువచ్చిన అర్జీలను ఏపీవో దేవిరాజ్ స్వీకరించి తన పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని అధికారులకు పంపి పరిష్కరించేలా చూడాలన్నారు. ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసించే నిరుపేద గిరిజన కుటుంబాలకు జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే ఐటీడీఏ లక్ష్యమన్నారు ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు, పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాలు, పట్టాభూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థిక సాయం దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సాయం, గురుకులం సీట్లు, పై చదువులకు ఆర్థిక సాయం కోసం అర్జీలు వచ్చినట్లు తెలిపారు. గిరిజనదర్బార్ లో వచ్చిన అర్జీలను పరిశీలించి ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసీ రవీంద్రనాథ్, ట్రైబల్ ఈఈ తానాజీ, ఏటిడబ్ల్యూ గురుకులం నాగార్జునరావు, ఏపీవో పవర్ ఏఈ మునీర్పాషా, ఎస్టీసీ ఉదయ్ కుమార్, డిటీ ఆర్వో ఎఫ్ఆర్ లక్ష్మినారాయణ, డీడీ పర్యవేక్షకురాలు ప్రమీంబాయ్ ఐపీఎస్ సూపర్వైజర్ రాజేశ్వర్, హెచ్ఐవో లింగ్యానాయక్, శాఖల సిబ్బంది ఆవర్ణ, స్వాతి, జోగారావు, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ సిపిఐ పక్ష నేతగా జమలయ్య



**కొత్తగూడెం అర్బన్/డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిల్ సిపిఐ పక్ష నాయకుడిగా రామవరం ఏరియా, పంజాబ్ గడ్డ, 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్యను ఎంపిక చేశారు. ఈ మేరకు జమలయ్యను సిపిఐ పక్ష నాయకుడిగా నియమిస్తూ సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జారీచేసిన ఆమోద లేఖను సిపిఐ పక్ష కౌన్సిలర్ బృందం సోమావారం కొత్తగూడెం మున్సిపల్ కమిషనరుకు అందించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ తనను సిపిఐ పక్షాన నేతగా ఎంపిక చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిలర్ సమావేశంలో చేర్చించేందుకు వెసులుబాటు లభించిందని అన్నారు. ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తోటి కౌన్సిలర్ల సహకారంతో ప్రజా సమస్యలను సేకరించి కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించి పరిస్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

### –డబుల్ బెడ్రూంలతో పాటు నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి


### –డబుల్ ఇళ్లకు మూడు రంగులు వేసినా ముమ్మాటికీ కేసీఆర్ నిర్మించిన ఇళ్లే...


### –బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వినతిపత్రం అందజేత



**భద్రాచలం, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** భద్రాచలంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆరోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 20 వార్డుల్లో అనేకమంది పేదలు నివసిస్తున్నారని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్క నిరుపేదలను గుర్తించి నిష్పక్షపాతంగా సర్వే జరగాలని, నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేకుండా అద్దె ఇళ్లలో, దినసరి కూలీలుగా నివాసముంటూ కాలం వెళ్లదీస్తున్నా నిజమైన పేదలకు న్యాయం జరిగినప్పుడే ప్రజాపాలన అంటారన్నారు. వరద బాధితులకు కరకట్ట నిర్వాసితులకు కేటాయించిన డబుల్ బెడ్రూంలతో పాటు నిర్వాసితులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలన్నారు. చాలామంది. నిర్వాసితులు సొంతిళ్లను వదులుకుని వేరే దగ్గరకు వెళ్లే పరిస్థితిలేదని ఆ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మూడు రంగులు వేసినా అవి ముమ్మాటికీ కేసీఆర్ నిర్మించిన ఇళ్లే అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే అనంతరం పంచాయతీ ప్రజలందరికీ వాటింపు వేసి గ్రామసభ నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయాలని ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా. నిజమైన లబ్దిదారులను గుర్తించాలని డిమాండ్ చేశారు అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో దామోదరరావుకు నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో–కన్వీనర్ దేపాక పూర్ణచందర్రావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, బీఆర్ఎస్ మండల నాయకులు అంబటికర్ర కృష్ణ, గుంజా ఏడుకొండలు, గుంజా బాబు, బత్తుల వర్సింహులు, అయినాల రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాపుల సూరిబాబు, బాబి, దానియేల్, ప్రదీప్, ఇమంది నాగేశ్వరరావు, కీసర యువరాజు, శివ, చిట్టిమళ్ల అనిల్ కుమార్, కావూరి సీతామహాలక్ష్మి పూజల లక్ష్మి, ప్రియాంక, తెల్లం రాణి, బాడిన నాగరాజు, స్రవంతి పాల్గొన్నారు.

# గోదావరిలో యువకుడు మృతదేహం లభ్యం



**భద్రాచలం, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** గోదావరి నదిలో యువకుడు మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన కట్టా పవన్ ప్రదీప్(21) గత మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు పవన్ ప్రదీప్ కోసం గాలించిన ఎలాంటి ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం భద్రాచలం శివారులో గోదావరి నదిలో శవమై కనిపించాడు. అక్కడ చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో మూడు రోజుల క్రితం తప్పిపోయిన ప్రదీప్ గా గుర్తించి కుటుంబసభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. గోదావరి వంతెనపైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

### మానవ సేవే మాధవ సేవ:: – ఆర్గనైజేషన్ సీఈవో డాక్టర్ నరేందర్




**ఆళ్ళపల్లి, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి** మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న వెనుకబడిన గిరిజన విద్యార్థులకు ఐడిఓ ఇండిజన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సీఈవో డాక్టర్ నరేందర్, డైరెక్టర్ డాక్టర్ కపిల్, ఎంఎంయూ మెడికల్ ఆఫీసర్ బద్దు నాయక్ సంస్థవారు విద్యార్థులు చలికాలం నేపథ్యంలో ఇబ్బందులు పడవద్దని వెనుకబడిన ఆదివాసి విద్యార్థులకు చలి నుండి రక్షణ పొందేందుకు సేవదృక్పథంతో (దుప్పట్లు) రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, వార్డెన్ రవీందర్, ఉపాధ్యాయులు బాలకృష్ణ, లక్ష్మయ్య, ఆర్గనైజేషన్ సంస్థ సిబ్బంది రామారావు, డాక్టర్ లక్ష్మణ్, లీలా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోడుభూమిలో బోరు, కరెంట్ కై ఐటీడీఏ పి ఓ కు రైతులు వినతిపత్రం అందజేత



**టేకులపల్లి, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:** భద్రాచలం ఐటీడీఏ పిఓ కార్యాలయంలో సోమవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ ఆధ్వర్యంలో పెట్రంచెలక, ఎర్రాయిగూడెం స్టేజి, రామచంద్ర పేట గ్రామాల రైతులు పోడు భూములలో బోరు, కరెంటు సదుపాయాన్ని కల్పించాలని ఐటీడీఏ పిఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ సురేందర్, రైతులు తరదరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్ కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

# ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి )*



భద్రాచలం పట్టణంలో ఐటిడిఏ వెనుక రాజీవ్ నగర్ కాలనీలోని మనుబోతుల చెరువు నందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం సందర్భంగా అక్కడ నివాసం ఉంటున్న 14 కుటుంబాలకు చెందిన ఇండ్లను తొలగించి నిర్మాణం చేపట్టారని, తొలగించిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని ఆనాడు బాధ్యతల్లో ఉన్న జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్ డి ఓ శివన్నారాయణ రెడ్డి, ఎంఆర్ఓ రామకృష్ణ ఐ.టి. డి.ఏ.ఏ ఈ గోపాల్ లు ఆనాటి ఎమ్మెల్యే సున్నం రాజయ్య సమక్షంలో చర్చించి ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తయ్యాక మొదటగా మీకే ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు ప్రభుత్వ అధికారులు ఇండ్లు మొత్తం తొలగించి ఆ స్థానంలో డబుల్ బెడ్ రూమ్ఇండ్లు నిర్మించారని, కానీ నిర్వాసితులను ఇండ్లు కేటాయించలేదని నిర్వాసితులు సిపిఎం ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు గత తొమ్మిది సంవత్సరాలుగా అద్దె ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రధమంగా వారికే ఇండ్లు కేటాయిస్తామని చెప్పిన అధికారులు ఆ హామీని విస్మరించడం సరైంది కాదని అన్నారు. గత తొమ్మిది ఏండ్లుగా అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు నిర్వాసితులు వినతి పత్రాలు అందించడం జరుగుతుందని అయినా వారికి ఇండ్లు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వాస్తవవాస్తవాలను విచారించి బాధితులుగా ఉన్న నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు అలవాల రాజా, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి నిర్వాసితులు బంటు రామకృష్ణ, వెట్టి చిలకమ్మా, కళావతి, సావిత్రి, హిమాంబి, గంగమ్మ, నాగమణి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవ పోస్టర్లు ఆవిష్కరించిన మంత్రి



*భద్రాచలం, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 10వ తేదీవరకు జరిగే వైకుంఠ ఏకాదశి మహోత్సవాల వాల్ పోస్టర్స్ ను హైదరాబాద్ లో రాష్ట్ర దేవాదాయ, దర్మాదాయశాఖమంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమీషనర్ శ్రీధర్ ల చేతులమీదుగా ఆలయ ఈవో రమాదేవి, వేదపండితులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆహ్వానపత్రికలు అందించి వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ఎదుట షాపులను తొలగించిన పంచాయతీ అధికారులు



*భద్రాచలం, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలంలోని ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేట్ సమీపంలో ఫుట్ పాత్ లపై వ్యాపారాలు నిర్వహించే దుకాణాలను పంచాయతీ అధికారులు సోమవారం తొలగించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాల్సి ఉండటంతో ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఆ ప్రదేశంలో వ్యాపారాలు నిర్వహించే దుకాణాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందితో పాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం పట్టణంలోని సీఎం కప్-2024లో భాగంగా భద్రాచలం సిటీ జిమ్లో జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోగాల శ్రీనివాసరెడ్డి, కోచ్ జీవీ కోటిరెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు. జిల్లా స్థాయిలో పవర్ లిఫ్టింగ్ పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. పోటీల అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు ప్రముఖుల చేతులమీదుగా సర్టిఫికెట్లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు లకావత్ వెంకటేశ్వర్లు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి మహంతి, వెంకటకృష్ణాజి, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు మాధవరెడ్డి, అబ్దుల్ ఫరూక్, కావేటి రమేష్, సమీముద్దీన్, బోగాల వీరారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అధికారులున్న ఆదివాసులకు ఒరిగిందేమీ లేదు

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి )*



సోమవారం భద్రాచలం రాజుపేట కాలనీలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఆదివాసి సంక్షేమ పరిషత్ మాజీ డివిజన్ అధ్యక్షుడు సోందె దొర మాట్లాడుతూ కొమరం భీమ్ వారసులైన ఆదివాసి ప్రాంతావాసుల చట్టాలు ఎవరికి వర్తిస్తున్నాయి నిజమైన ఆదివాసులకా లేక వలస గిరిజనేతరులకా అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. చట్టాలను రక్షించాల్సిన అధికారులు ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు వ్యతిరేకంగా అక్రమాలు చేసేవారు పెరిగిపోతున్న అధికారులు మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఏజెన్సీ చట్టాలు ఆదివాసీల కన్నా జిల్లా వ్యాప్తంగా, భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా కొందరి గిరిజన నేతరుల చుట్టాలుగా మారాయని ఆయన ఆగ్రహం వ్యక్తం పరిచారు. గిరిజన చట్టాల అమలు కొరకు పోరాటాలు చేస్తు అధికారులకు ఫిర్యాదు చేసిన వాటిని అమలు చేసే దిశగా చేయట్లేదని వాపోయారు. కళ్ళ ముందు ఏజెన్సీ సంపదని, ఏజెన్సీ ప్రాంతంలో వెలుస్తున్నటువంటి గిరిజన నేతరుల భవనాలు కొందరు గిరిజనేతర్లు భూకబ్జాలు చేస్తున్నారని,అదేవిధంగా అమాయక ఆదివాసుల ను వ్యాపార రూపంలో దోచుకుంటున్న అధికారులకు మాత్రం అట్టి అర్హత లేని వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.ఆదివాసీల అభివృద్ధి కొరకు భూసమస్యలపై అధికారులకు దరఖాస్తులు చేసిన ఐటీడీఏ, కలెక్టర్, స్థానిక మండల ఆఫీసులలో గుట్టలుగా ఫైల్ లు చదబట్టి మిగిలిపోవడం జరుగుతుంది తప్పా ఆ సమస్యలకు పరిష్కారం జరిగే పరిస్థితి కనపడటం లేదని వాపోయారు.ఆదివాసి రిజర్వేషన్ ద్వారా ఆదివాసుల యువతకు దక్కాల్సిన ఉద్యోగాల విషయంలో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం పరిచారు. ఇట్టి సమస్యలపై త్వరలోనే అధికారుల కార్యాలయాల ముట్టడికి గిరిజన ఉద్యమానికి సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమం నాయకులు కోడి చంటి దొర,కల్లూరి శ్రీనివాస్, రాముడు దొర, వెంకట్ రామ కృష్ణ,వరస సర్వేశ్వరావు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి లో నేషనల్ హైవే నిర్వాసిత ప్రాంతాల మార్కింగ్



*టేకులపల్లి డిసెంబర్ 16, ప్రజాజ్యోతి :*

నేషనల్ హైవే 930పి వలిగొండ నుండి కొత్తగూడెం వరకు నిర్మాణం కొరకు టేకులపల్లి మండల కేంద్రంలో నేషనల్ హైవే అధికారులు గుర్తించిన మార్పును పరిశీలించిన అధికారులు. సోమవారం టేకులపల్లి మండల కేంద్రంలో నేషనల్ హైవే ఏఈ అలీ ఆధ్వర్యంలో నేషనల్ హైవే కింద పోయే ఇండ్లు, స్థలాలు వివరాలను సేకరించి స్థలాలకు మార్కింగ్ పెట్టిన అధికారులు, గ్రామ ప్రజలు, ఇల్లు కూలిపోతున్న, స్థలాలు పోతున్న ప్రజలు కూడా వీరికి సహకరించారు

## సింగరేణి దినోత్సవం సందర్భంగా వెల్ బేబీ షో పోటీలు

*కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి ):*

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో 23.12.2024 వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో 'అత్యంత ప్రతిష్ఠత్మకముగా జరిగే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకలను పురస్కరించుకొని, ఉద్యోగుల కుటుంబ మహిళల కొరకు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా సింగరేణి ఉద్యోగుల 5 సంవత్సరాల లోపు పిల్లలకు సోమవారం ఉదయం 10.00 గంటలకు కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో వెల్ బేబీ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిఎం ఓ పి.సుజాత తో పాటు ఏసిప ఎంఓ ఎం.ఉష హాజరయ్యారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు 23.12.2024 న సాయంత్రం ప్రకాశం స్టేడియంలో ' జరిగే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకలలో బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ పి.సుజాతతో పాటు ఏసిద ఎంఓ ఎం.ఉష,డి వై.సి ఎం ఓ సునీల, డాక్టర్ క్యాబ తస్నీన్, సీనియర్ పి ఓ ఎం.శ్రీనివాస్, మట్రొన్ మిస్ శాలే, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి మహిళా ఉద్యోగులకు దీపాలంకరణ పోటీలు

*కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి ):*

కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతంపూర్ సేవ సభ్యులకు, జిఎం ఆఫీస్ మహిళా ఉద్యోగులకు సింగరేణి దినోత్సవ వేడుకలు-2024 పురస్కరించుకొని ప్రగతి వనం, రుద్రంపూర్ లో సోమవారం దీపాలంకరణ (ముగ్గుల) పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా సేవ ప్రెసిడెంట్ జి. మధురవాణి షాలేం రాజు హాజరై పోటీలను ప్రారంభించారు. రుద్రంపూర్, గౌతమ్ పూర్ త్రీ ఇంక్లైన్ లోని బెస్ట్ ఎన్విరాన్మెంట్ హౌస్ కొరకు రిజిస్ట్రేషన్ ఎంచుకున్న హౌస్లను బెస్ట్ ఎన్విరాన్మెంట్ హౌస్ కమిటీ మెంబర్ డిజిఎం (ఐఈడి) ఎన్.మోహన్, సీనియర్ పిఓ ఎం.మురళి, సివిల్ ఇంజనీర్ రాజారామ్ సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా సేవ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన వారికి 23.12.2024 సోమవారం న ప్రగతి వనం నందు జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగునని ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవ ప్రెసిడెంట్ జి.మధురవాణి షాలేం రాజుతో పాటు పద్మజారాణి కోటి రెడ్డి, ఏజిఎం (ఫైనాన్స్) కే.హనసమలత, ఎం హేమలత మురళి, డిజిఎం (ఐఈడి) ఎన్.మోహన్, సీనియర్ పిఓలు, ఎం.మురళి, జి.సంఘమిత్ర, సివిల్ ఇంజనీర్ రాజారాం, సేవ సెక్రటరీలు అనిత, సేవసభ్యులు, మహిళలు పాల్గొన్నారు.